www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 11, ఏప్రిల్ 2025 | పేజీలు: 04

## లాటిన్ అమెరికన్ సదస్సుకు దళిత పరిశోధకుడు

- ప్రపంచంలో ప్రసిద్ధిగాంచిన యూనివర్సిటీ ఆఫ్ బ్రిస్టల్‌లో నిర్వహిస్తున్న సొసైటీ ఫర్ లాటిన్ అమెరికా సదస్సులో పత్ర సమర్పణ చేయబోతున్న మొలకలపల్లి శివకుమార్

2లో..



# అందుబాటులోకి పోలీసు సాయుధ దళ కార్యాలయం..

## జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కృషిని హర్షిస్తూ సిబ్బంది ఘన సన్మానం..





వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

అసంపూర్తిగా మిగిలిపోయిన పోలీసు సాయుధ దళ కార్యాలయం అందుబాటులోకి తేవడంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కృషి ఎంతో ఉందని ఉన్నతాధికారుల నుండి క్రింది స్థాయి సిబ్బంది వరకు హర్షం వ్యక్తం చేస్తూ ఘన సన్మానం చేశారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం తో పాటు సాయుధ దళ కార్యాలయానికి శ్రీకారం చుట్టారు. నూతన భవనాలు అందుబాటులోకి వచ్చేవరకు జిల్లా కేంద్రం సమీపంలోని రెడ్డి సేవా సంఘం భవనంలో నెలకు 88వేలు అద్దె చెల్లించి విధులు నిర్వహిస్తున్నారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చి పరిపాలన కార్యక్రమాలన్నీ కొనసాగుతుండగా సాయుధ దళ కార్యాలయం పనులు 90 శాతం పూర్తయి మిగిలిన 10 శాతం పనుల కోసం నిధులు లేక నెలకు భారీ అద్దె చెల్లించేవారు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మిగిలిపోయిన అసంపూర్తి భవనాన్ని పూర్తి చేసేందుకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నిధులనుంచి 10 లక్షలు మంజూరు చేయించడంతో పాటు మిగతా 2లో..

# అర్హులందరికీ సన్నబియ్యం పంపిణీ చేయాలి

- రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుదారులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి
- వేసవి నేపథ్యంలో జిల్లాలో ప్రజలకు ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



మహబూబాద్, (ఫోకస్ న్యూస్)-ఏప్రిల్ 10:

గురువారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, తో కలిసి జిల్లాలో ఆకస్మిక పర్యటనలు చేశారు. నెల్లికుదురు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న రాజీవ్ యువ వికాసం పథకం మిగతా 2లో..

# నేర రహిత గ్రామంగా రామన్‌పాడు

- గ్రామస్తులను అభినందించిన ఎస్పి రావుల గిరిధర్

2లో..



# అందుబాటులోకి పోలీసు సాయుధ దళ కార్యాలయం

(మొదటిపేజీ తరువాయి..)

మరో రెండున్నర లక్షలు దాతల నుంచి రాబట్టి పనులు పూర్తి చేయడంతో ఈ నెల 4న రాష్ట్ర డిజిపి జితేందర్ చేతులమీదుగా కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయుధ దళ పోలీసు కార్యాలయాన్ని అందుబాటులోకి తేవడంలో జిల్లా ఎస్పీ కృషి ఎంతో ఉందని జిల్లా స్థాయి పోలీసు ఉన్నతాధికారుల నుండి క్రింది స్థాయి సిబ్బంది వరకు గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆయనను కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సాయుధ దళ అదనపు ఎస్పి వీరారెడ్డి, ఇన్చార్జ్ అదనపు ఎస్పి ఉమామహేశ్వర రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస కుమార్, అప్పలనాయుడు, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్ తదితరులు పాల్గొన్నారు.





# అర్హులందరికీ సన్న బియ్యం పంపిణీ చేయాలి

(మొదటిపేజీ తరువాయి..)

దరఖాస్తు దారుల ఆన్లైన్ నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. దరఖాస్తుదారులకు కావలసిన అన్ని ఏర్పాట్లను సేవా కేంద్రంలో ఏర్పాటు చేయాలని సూచించారు. దరఖాస్తుదారులకు ఈ పథకంలో వర్తించే అన్ని వివరాలు తెలియజేయాలని సూచించారు. నెల్లికుదురు మండలం రేషన్ దుకాణం నెంబర్ 1, ను తనిఖీ చేసి డీలర్ మద్ది బుజ్జమ్మ తో మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అర్హులైన రేషన్ కార్డు దారులందరికి అందించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేపట్టాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని సూచించారు ఎండాకాలం నేపథ్యంలో తగిన ఏర్పాట్లను రైతులకు కల్పించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రస్తుత ఎండాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్స్ పరిధిలలో ముందస్తు వైద్య క్యాంపులు నిర్వహించాలని తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని ఆరోగ్యపరంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

### సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన జిల్లా కలెక్టర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మహబూబాబాద్ మండలం, జరుపులతండ గ్రామ పంచాయతీ, పరిధిలోని చీకటి చింతల తండలోనీ సన్న బియ్యం లబ్ధిదారులైన బానోతు గోవింద్ గృహంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్ జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్, స్థానిక తహసిల్దార్ భగవాన్ రెడ్డి, తదితర అధికారులు, ఈ సందర్భంగా కలెక్టర్ గోవిందు కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారుడు బానోత్ గోవిందు మాట్లాడుతూ ప్రభుత్వం సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టి ప్రతి పేదవాడి కుటుంబం కడుపునిండా భోజనం చేయడం జరుగుతుందని, ఈ పథకం ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, నెల్లికుదురు తాసిల్దార్ రాజు, మహబూబాబాద్ తాసిల్దార్ భగవాన్ రెడ్డి, ఎంపీడీవో రఘుపతి రెడ్డి, సంబంధిత అధికారులు ఉన్నారు.



# నేర రహిత గ్రామంగా రామన్‌పాడు అద్భుతం

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్రంలో నేర రహిత గ్రామం ఉందో లేదో తనకు తెలీదు కానీ తాను పనిచేసే వనపర్తి జిల్లాలో రామన్ పాడ్ అనే గ్రామం నేర రహిత గ్రామంగా నిలవడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆనందం వ్యక్తం చేశారు. మదనాపురం మండలం రామన్ పాడు గ్రామంలో గురువారం శాంతి భద్రతలు, సైబర్ నేరాలపై ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని నేరరహిత గ్రామంగా తెలియడంతో ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు. అనంతరం సైబర్ నేరాలు ఆన్లైన్ బెట్టింగ్ గంజాయి డ్రగ్స్ మత్తు మందులపై రోడ్డు ప్రమాదాలపై జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆత్మకూర్ సిఐ శివ కుమార్ ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. ప్రజల రక్షణ, భద్రత కల్పించడం కోసం పోలీసు శాఖ నిరంతరం పనిచేస్తుందని, ప్రశాంత వాతావరణం, శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసు శాఖకు ప్రజలు సహకరించాలని కోరారు.

# మహారాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

- **6 తులాల బంగారం, స్విఫ్ట్ డిజైర్ కారు, 3 సెల్ ఫోన్లు**

**స్వాధీనం: డిఎస్పి వెంకటేశ్వరరావు**

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్):**

మహారాష్ట్రకు చెందిన దొంగల ముఠాను అరెస్టు చేసినట్లు డిఎస్పి వెంకటేశ్వరరావు విలేకరుల సమావేశంలో తెలిపారు. మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఇద్దరు మగవారు, ఐదుగురు స్త్రీలు కలిసి కొత్తకోటలో ఈనెల 2న లాడ్జిలో బస చేసి 3న శివ హనుమాన్ జ్యువెలరీ షాపుకు వెళ్లి బంగారం కొనుగోలు చేస్తున్నట్లు షాపు నిర్వాహకులను నమ్మించి వారితో ముగ్గురు మాటలు కలిపి మిగతావారు ఆరు తులాల బంగారం దొంగిలించినట్లు ఆయన తెలిపారు. షాపు యజమాని ఫిర్యాదు మేరకు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాలతో ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేసి కేసును చేదించినట్లు ఆయన తెలిపారు. కొత్తకోట సీఐ రాంబాబు నేతృత్వంలో దొంగల ముఠాను అరెస్టు చేసి గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో విలేకరుల సమక్షంలో దొంగిలించిన బంగారాన్ని, కారు, మూడు సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకొని నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కేసును సత్వరమే చేదించిన కొత్తకోట సీఐ రాంబాబు ఎస్ఐ ఆనంద్ సిసిఎస్ఐ రామరాజు కానిస్టేబుల్‌లను అభినందించి నగదు రివార్డు అందజేయనున్నట్లు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కొడకండ్ల ఏఎంసి చైర్మెన్

**జనగామ (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 10:**

పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలం, రామరాజుపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండాలు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, దళారులను నమ్మి రైతులు మోసపోవద్దనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కృషి చేస్తుందని, ధాన్యం కొనుగోల్లలో అవకతవకలు లేకుండా చూడాలని,రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని, దళారులను నమ్మి మోసపోవోద్దని, వాతావరణంలో వస్తున్న మార్పుల దృష్ట్యా అధికారులు త్వరగా ధాన్యాన్ని కొనుగోల్లను పూర్తి చేయాలని సూచించారు.

## లాటిన్ అమెరికన్ సదస్సుకు
# దళిత పరిశోధకుడు

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 10:**

వనపర్తి జిల్లాలోని చిన్నంబావి మండలం చిన్న దగడ గ్రామానికి చెందిన దళిత యువకుడు మొలకలపల్లి శివ కుమార్ లాటిన్ అమెరికన్ సదస్సుకు ఎంపికయ్యారు. తన బాల్యం నుండే చురుకైన విద్యార్థిగా అందరి మన్ననలు పొందుతూ తెలివైన విద్యార్థిగా పేరు తెచ్చుకున్నారు. స్పానిష్‌లో పరిశోధన కొనసాగిస్తున్న శివకుమార్ పరిశోదనపట్ల నిజయితిగా, నిస్వార్ధంగా ఉంటూ ముందుకు సాగుతూ తాను ప్రతిపాదించిన పత్రాన్ని గుర్తించిన యూనివర్సిటీ ఆఫ్ బ్రిస్టల్ లండన్ బృందం తన పరిశోదన పత్రాన్ని సమర్పించాలని కోరుతూ ఆహ్వానం పంపినట్లు ఆయన తెలిపారు. ఈ సదస్సు ఏప్రిల్ 10, 11 తేదీలలో జరగనున్నదన్నారు.

**కుటుంబ నేపథ్యం..:** నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన మొలకలపల్లి శివకుమార్ అనేక ఆటుపోట్ల మధ్య తన చదువును ప్రారంబించి వస్తున్నా కష్టాలను ఎదిరించడానికి చదువే ఆయుధంగా బావించిన తను బాల్యం దశ నుండే ప్రతిభావంతుడిగా ఉంటూ తనదైన శైలిలో అందరి మన్ననలు పొందారు. అక్ష్యరాస్యతకు దూరమైన తన తల్లి దండ్రులు, (శేషమ్మ, బాబు) వాళ్ళ పిల్లలను మెరుగైన విద్యావంతులుగా చెయ్యాలనే ఉద్దేశ్యం తో తన పిల్లలకు ఏ లోటు రాకుండా తగు జాగ్రతలు తీసుకుంటూనే ఉన్నత లక్ష్యా న్ని చేరుకోవాలనే తపనను తన కుమారుడు నిజం చేశాడు. ప్రపంచంలో ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీల నుండి పాల్గొనే అత్యంత అరుదైన సదస్సును యూనివర్సిటీ ఆఫ్ బ్రిస్టల్ లండన్‌లో నిర్వహించబడుతుంది. లాటిన్ అమెరికన్ సదస్సుకు ప్రపంచ దేశాలలో పేరు ప్రఖ్యాతులు గాంచిన పరిశోధకులు, ఆచార్యులు, సోషల్ సైంటిస్ట్ లు పాల్గొనే అంతర్జాతీయ వేదికపై తను పరిశోదించిన అంశాలు అనుభవాలను వ్యక్తపరచడానికి లబించిన గొప్ప అవకాశంగా భావిస్తున్నానని చెప్పారు.

**విద్యాభ్యాసం..:** పాఠశాల విద్య నుండి ఇంటర్మీడియట్ వరకు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో చదువుకున్నారు.

**డిగ్రీ:** స్పానిష్ లాంగ్వేజ్‌లో చదువుకున్నారు (ఇంగ్లీష్ మరియు దేశభాషల విశ్వవిద్యాలయం హైదరాబాదులో)

**పీజీ:** స్పానిష్, జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ ఢిల్లీ. జాతీయస్థాయిలో జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ కు ఎంపికయ్యారు. ప్రస్తుతం జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, ఢిల్లీ డిపార్ట్మెంట్ ఆఫ్ స్పానిష్‌లో పరిశోధకులుగా కొనసాగుతున్నారు.



# విగ్రహ ప్రతిష్టకు ఎమ్మెల్యే విరాళం

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి పట్టణంలోని పాత బజార్ నాలుగవ వార్డులో దక్షిణ కాళికాంబ సమేత కమటేశ్వర స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్టకు ఎమ్మెల్యే మేఘారెడ్డి మూడు లక్షల 50 వేల భారీ విరాళాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా గురువారం నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్, పట్టణ అధ్యక్షులు చందర్ ఆధ్వర్యంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ అజయ్ కౌన్సిలర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని ఎమ్మెల్యేకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పెద్దమందడి, నేటి ఫోకస్ న్యూస్:**

వాతావరణ మార్పులో భాగంగా ఆకస్మిక ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై శివకుమార్ సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు ప్రజలు సురక్షిత ప్రాంతంలో ఉండాలని భారీ వృక్షాల కింద ఉండరాదని తెలిపారు. వర్షాల కారణంగా పాత ఇండ్లను వదిలి సురక్షిత నివాస గృహాల్లో తలదాచుకోవాలని కోరారు.

# గుత్తేదారుల కోసమే నల్లగొండకు సాగునీటి తరలింపు





**-ఏదుల, రేవల్లి మండలాల రజతోత్సవ సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

గుత్తేదారుల కమిషన్ల కోసం కాంగ్రెస్ నాయకులు 1800 కోట్లతో ఏదుల రిజర్వాయర్ నుండి నల్లగొండకు సాగునీటిని తరలించే ప్రయత్నాలు చేయడం తగదని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. గురువారం ఏదుల, రేవల్లి మండలాల్లో నిర్వహించే రజతోత్సవ సన్నాహక సమావేశాల్లో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఉమ్మడి జిల్లాకు తలమానికంగా ఏదుల రిజర్వాయర్ ను నాటి సీఎం కెసిఆర్ ఆశీర్వాదంతో కల్వకుర్తి, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుల అనుసంధానంతో కరువు పారద్రోలే ఆలోచనతో పనులు తుది దశకు చేరగా కేవలం 600 కోట్లు ఖర్చు చేసి ఉంటే ప్రాజెక్టు పూర్తి అయి ఉమ్మడి జిల్లా రైతాంగానికి సమృద్ధిగా నీరు అందేదని చెప్పారు. నల్లగొండ జిల్లాలోని రెండు లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వడానికి 100 కోట్లతో వట్టెం రిజర్వాయర్ నుండి మేడికొండ వాగు ద్వారా డిండికి నీళ్లు తరలించి రెండు లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చే అవకాశం ఉన్నప్పటికీ అవగాహన లేక కమిషన్ల కోసం ఏదుల రిజర్వాయర్ నుండి రైతుల భూములకు నష్టం కలిగిస్తూ ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ 1800 కోట్లతో ప్రతిపాదనలుపొందించడం దుర్మార్గమని దుయ్యబట్టారు. ప్రజలు, ఉమ్మడి జిల్లా రైతాంగం ప్రభుత్వ చర్యలను తక్షణమే ఖండిస్తూ అడ్డుకోవాలని కోరారు. ఏదుల మండలాన్ని తాను తెస్తే కనీస జ్ఞానం లేని కాంగ్రెస్ వాళ్లు తామే తెచ్చినట్లు ఫోజులు కొట్టడం సిగ్గుచేటని విమర్శించారు. మంచి చేసే కేసిఆర్ ను మరిచి మాయ మాటలు చెప్పే రేవంత్ ను నమ్మి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రస్థానం భావితరాలకు స్ఫూర్తి కలిగించాలని రజతోత్సవ సభ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు తమ ఇంటి పండుగగా భావించి భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాగం తిరుపతిరెడ్డి అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ నందిమల్ల అశోక్ దొడ్ల రాములు మాజీ సర్పంచులు ఇందిరా లాల్ సింగ్ నరసింహారెడ్డి రమేష్ నాయకులు శివ లక్ష్మణ్ శంకర్ రెడ్డి తిరుపతిరెడ్డి హుస్సేన్ బుచ్చిరెడ్డి సుల్తాన్ హనుమంతు యాదవ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి సునీల్ కృపాకర్ రెడ్డి బంకల స్వామి ఉషన్న యాదవ్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, గ్యాస్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలి

మహబూబాద్ నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 10

సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెంచిన పెట్రోల్ గ్యాస్ డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలని, పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ అన్నారు. గురువారం మహబూబాద్ డివిజన్లోని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. బీజేపీ కేంద్రంలో అధికారం చేపట్టినప్పటి నుండి ఇప్పటి వరకు 9సార్లు పెట్రోలియం గ్యాస్ ఉత్పత్తుల ధరలు పెంచి ప్రజలపై భారాల మోపిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల ధరలు సగానికి సగం తగ్గిపోయినప్పటికీ మన దేశంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల ధరల పెంచడం దుర్మార్గమైన చర్యని విమర్శించారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్లు ప్రజలకు ఉచితంగా ఇస్తామనీ ఒక ప్రక్క చెబుతూనే కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచి




పెట్రోలియం ఉత్పత్తులు ధరలు తగ్గించాలని డిమాండ్ చేసారు, లేనియెడల ప్రజాగ్రహానికి ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం గురి కాక తప్పదని, ప్రజల తరఫున సిపిఎం పోరాడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు. అలవాలా వీరయ్య. పాపారావు. సమ్మెట రాజమౌళి.

పేదలు మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపుతున్నారు అని అన్నారు. పెట్రోలియం ఉత్పత్తులైన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం అంటే ప్రజలు కొనే అన్ని నిత్యవసర సరుకులు ధరలు పరోక్షంగా పెంచడమేనని అన్నారు. ధరలు ఒక వైపు పెంచుతూనే ఆ భారం ప్రజలపై పడదనీ అబద్ధాలు చెప్పడం మరి ఆశ్చర్యంగా ఉందని అన్నారు. తక్షణమే పెంచిన దూడ్డెలా రామ్మూర్తి. కుంట ఉపేందర్. వన్ టౌన్ ఏరియా కార్యదర్శి రావుల రాజు. పట్టణ కమిటీ సభ్యులు చిపిరి యాకయ్య. కుమ్మరి కుంట్ల నాగన్న. హేమ నాయక్. చాగంటి భాగ్యమ్మ. వంకుడోతు రమాదేవి. పంజాల ఉపేంద్ర. లాలయ్య. గౌని వెంకన్న. యామగాని వెంకన్న. పులి గుజ్జు వెంకన్న. బానోతు ప్రకాష్. భూక్యా రాజేష్. తదితరులు పాల్గున్నారు.



# రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**-వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సింగిల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి**

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:

రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని సింగిల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం పెద్దమందడి, అల్వాల, మణిగిల్ల, మోజర్ల, మద్దిగట్ల, గట్ల ఖానాపూర్ గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో పైకం జమ అవుతుందని తెలిపారు. దళారులను నమ్మకుండా నేరుగా వరి కొనుగోలు కేంద్రాలకు రైతులు తమ ధాన్యాన్ని తేవాలని సన్నబడ్లకు 500 బోనస్ ఏ గ్రేడ్ ధాన్యానికి 2320 సన్న వడ్లకు 500 బోనస్ కలిపి క్వింటాలుకు 2820 రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో కార్యాలయ సీఈవో జగదీశ్వర్ రెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు విట్టా శ్రీనివాసరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ నరేష్, రామ్సింగ్, మాజీ ఎంపీ పీ రఘు ప్రసాద్, నాయకులు మన్యంకొండ, బుచ్చి లింగం, సత్యారెడ్డి, లక్ష్మీకాంత రెడ్డి, శివారెడ్డి, బాల్రెడ్డి, మణికుమార్, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవికుమార్, బుచ్చన్న అగ్రికల్చర్ సిబ్బంది సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లేర్ల అంగన్వాడి సెంటర్‌లో పోషణ పక్షం కార్యక్రమం

**- హాజరైన సూపర్ ఐసీడీఎస్ సూపర్ వైజర్ వాణిశ్రీ**

యాదాద్రి భువనగిరి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 10



ఆత్మకూర్ మండలంలోని పల్లేర్ల గ్రామంలో అంగన్వాడి సెంటర్లో పోషణ పక్షం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ వాణిశ్రీ పాల్గొని మాట్లాడుతూచిరుధాన్యాలలో అధిక పోషక విలువగల పదార్థాలు ఉంటాయని గర్భిణీలు బాలింతలుఈ ఆహారాన్ని తీసుకోవాలని,గర్భవతులు బాలింతలు సరైన సమయాల్లో పౌష్టిక ఆహారం తీసుకోని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. తల్లులకు,గర్భిణీ స్త్రీలకు,బాలికలకు మిల్లెట్స్ గురించి, రక్తహీనత, చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు.. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మాధవి, అండాలు,మేఘాలత చిన్నారులు,తల్లులు,గర్భవతులు పాల్గొన్నారు.

# 17న తుడుం దెబ్బ బహిరంగ సభను విజయవంతం చేయండి

ములుగు నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 10



గురువారం గోవిందరావుపేట మండలం లోని పసర గ్రామంలో కుమ్రం భీమ్ చౌరస్తా కలో తుడుం దెబ్బ మండల అధ్యక్షులు గొంది కిరణ్ ఆధ్వర్యంలో చలో ఇల్లందు ఆదివాసి బహిరంగ సభ కరపత్ర%శీ% ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ ఉద్యమాల కార్యకర్త దళిత రత్న అవార్డు గ్రహీత నెమలి నర్సయ్య,మాదిగ తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి చింత కృష్ణఆదివాసీ, హాజరై వారు మాట్లాడుతూ.. మంద కృష్ణమాదిగ పోరాటంతో గత సం.,రం ఆగస్టు ఒకటో తారీకు రోజున గౌరవ సుప్రీంకోర్టు ఎస్సీ ఎస్టీ ఉపకులాల్లో వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఎస్టీ వర్గీకరణ పై కమిషన్ నియమించాలని షెడ్యూల్ తెగలలో విద్య ఉద్యోగ సంక్షేమ ఉపాధి, రాజకీయాల్లో ఒకే వర్గానికి సంబంధించిన వారు రాజకీయ ప్రాతినిధ్యాన్ని ఉద్యోగ అవకాశాల్ని పొందుతున్నారని 33 తెగల్లో ఉన్న అత్యంత వెనుక బడిన ఉన్న ఆదివాసి కోయ, గోండు కోలాం లకు ఉప కులాలైన, ఆదివాసి నాయకపోడ్ లు నష్టపోతున్నారని ప్రధానంగా వేరే రాష్ట్రాలలో బీసీలుగా,ఎస్సీలుగా ఓసీలుగా, ఉన్నటువంటి ఈ రాష్ట్ర ఎస్టీలుగా ఆమోదించక గుర్తించబడ్డ వలసవాదులు లక్షలాదిమంది చుట్టుపక్క రాష్ట్రాల నుంచి వచ్చి అట్టడుగున అణగారిన వర్గం గా ఉన్నటువంటి ఆదివాసీల విద్యా, ఉద్యోగ, సంక్షేమ ఉపాధి,రాజకీయ రంగాల రిజర్వేషన్లను దోచుకుంటున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఎస్టీ వర్గీకరణ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు లో షెడ్యూల్ కులాలలోని 59 కులాలను ఉపకులాలతో ఆ కులాలలో అసమానతలు ఉన్నట్టుగానే, షెడ్యూలు తెగలలో ఒకటి రెండు తెగలు మాత్రమే అన్ని రంగాలలో ముందు ఉన్నాయని, మిగతా 31 తెగలకు అన్ని రంగాలలో నష్టం జరుగుతుందని, నేటికీ ఆదివాసి లలో పదవ తరగతి కూడా చదవని తెగలు ఉన్నాయంటే భారతదేశాని కే అవమానకరమని ఆవేదన వ్యక్తం చేశారు. దాని కనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి షెడ్యూలు తెగలలో కూడా వెంటనే కమిషన్ ఏర్పాటు చేసి షెడ్యూలు తెగలను ఏ బీసీడి లుగా వర్గీకరించి వారి వారి జనాభా నిష్పత్తి ప్రకారం, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ %దీ=% అంబేద్కర్ 5 వ షెడ్యూల్ ను అనుసరించి ఆదిమ మూలవాసులైన ఆదివాసి తెగలకు పూర్తిగా న్యాయం చేయాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని,రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము %ూ% వర్గీకరణ కమీషన్ నియమించి ఆదివాసి తెగలకు సంపూర్ణ న్యాయం చేకూర్చాలని వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయక పోడ్ హక్కుల పోరాట సమితి నాయకపోడ్ దెబ్బ వ్యవస్థాపక పోలిట్ బ్యూరో సభ్యులు బొల్లెం సారయ్యనాయక పోడ్, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు వట్టం జనార్ధన్ జిల్లా కార్యదర్శి ఈక జగ్గారావు ఆదివాసి ఉద్యోగుల సంఘం సీనియర్ నాయకులు ఆన్నెబోయిన కేశవరావు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యనగ%శీ%ధుల మొగిలి పసర మాజీ సర్పంచ్ ముద్దబోయిన రాము మండల నాయకులు చింత విజయ్, వెంకట్ ప్రసాద్, అంబేద్కర్ భవన్ విగ్రహ నిర్మాణ సమితి కోర్ కమిటీ సభ్యులు నక్క బుచ్చన్న, ఆదివాసీ మహిళ సంఘం జిల్లా నాయకురాలు సువర్ణపాక లక్ష్మీ, చింత మెనకబెడీ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ టు మెదక్ నేషనల్ హైవే 765 డి రహదారిపై అసౌకర్యంగా మారిన విద్యుత్ దీపాలు

నేటి ఫోకస్ న్యూస్ కౌడిపల్లి ఏప్రిల్ 10 :



కౌడిపల్లి మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై విద్యుత్ దీపాలు స్ట్రీట్ లైట్స్ అసౌకర్యంగా గత నాలుగు నెలల పాటు కొనసాగడం వలన గ్రామంలో వాహనదారులకు రోడ్డుపైన ప్రయాణిస్తున్నటువంటి ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారడం వలన ఇబ్బం దులకు గురికావడం జరుగుతుంది. ప్రాణాంత కంగా జరుగుతున్నటువంటి దుస్థితిని గమనించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కౌడా శ్రీనివాస్ గుప్తా మరి కొంతమంది ప్రజాప్రతినిధులు జి ముఖేష్ ఈ విషయంపై ఎవరు ఎలాంటి చర్యలు తీసుకుంటా లేరని ఎంపీడీవో శ్రీనివాస్ కు వినతి పత్రం అందించడం జరిగింది. సమాచారాన్ని తెలుసుకున్న ఎంపీడీవో శ్రీనివాస్ ప్రజల సమస్యలను తమ వద్దకు తీసుకురావడం గర్వకారణమని ప్రజా శ్రేయస్సు మేరకు తాను కృషి చేస్తానని మనస్ఫూర్తిగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖేష్, జాకీర్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## 14 లోగా రాజీవ్ యువ వికాస దరఖాస్తులను అందజేయాలి

### ఎంపీడీవో వేణుమాధవ్

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఏప్రిల్ 10:



యువత నిరుద్యోగుల ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులను ఈనెల 14 వరకు ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని వేణుమాధవ్ అన్నారు. గురువారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ కార్పొరేషన్ ద్వారా ఈ పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు. ఆయా వర్గాల జనాభా ప్రాతిపదికన మండలానికి యూనిట్లు కేటాయిస్తారని తెలిపారు. రూ.50 వేల వరకు ఖర్చయ్యే యూనిట్లకు ప్రభుత్వం వంద శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు. రూ.50 వేల నుంచి రూ. లక్ష వ్యయంతో కూడిన ప్రాజెక్టులకు 90 శాతం సబ్సిడీ 10 శాతం బ్యాంకు రుణం ఉంటుందనీ, 2 లక్షల వరకు 80 శాతం, 4 లక్షల వరకు ఉన్న యూనిట్లకు 70 శాతం సబ్సిడీ ఇచ్చి మిగిలిన 30 శాతం బ్యాంకు రుణాల ద్వారా గ్రౌండింగ్ చేయడం జరుగుతుందని తెలియజేశారు. నిరుద్యోగులు స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించుకోవడానికై బీసీ, ఈబీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేసేందుకు ప్రవేశపెట్టిన ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 14వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొని, హార్డు కాపీలను మండల ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని కోరారు. కాగా ఇప్పటివరకు ఎస్సీ 354, ఎస్టీ 215, బీసీ 690, మైనార్టీ 31, ఈబీసీ 7 మొత్తం 1297 మంది దరఖాస్తు చేసుకున్నారు. కానీ వీరిలో 43 శాతం మంది మాత్రమే హార్డ్ కాపీలను ఎంపీడీవో కార్యాలయంలో అందజేశారని, మిగిలిన వారు సకాలంలో అందజేయాలని కోరారు.



## కఠిన వెనుక కారుణ్యం

**- ఔన్నత్యం చాటుకున్న ఎస్ఐ క్రాంతి కిరణ్**

**- బాధిత కుటుంబానికి రూ. 10 వేలు ఆర్థిక సాయం**

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఏప్రిల్ 10:

విధి నిర్వాహణలో ఎంత కఠినంగా ఉన్న కఠినం వెనుక కారుణ్యం దాగి ఉంటుంది. అవసమైనప్పుడు వారిలో ఉన్న ఔన్నత్యం చాటుకుంటారు. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రానికి చెందిన జర్నలిస్టు శ్రీశైలం తండ్రి కందుల సోమయ్య (82) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా బుధవారం ఎస్సై క్రాంతి కిరణ్ ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంభ సభ్యులను మరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబ సభ్యులు దూరమైనప్పుడు ధైర్యం కోల్పోవద్దని చెప్పారు. రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విజయ్ భాస్కర్, సుంకరి ప్రశాంత్, స్థానికులు ఉన్నారు.

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- దళారులను నమ్మి మోసపోవద్దు**

**- ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్**

డోర్నకల్ నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 10:



రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని డోర్నకల్ ఎమ్మెల్యే రా%శీ%చందర్ నాయక్ అన్నారు. గురువారం శిరోలు మండలంలోని ఉప్పరి గూడెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సన్నరకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని, రైతులకు ఏ ఇబ్బంది ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. రైతులు కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యం తీసుకురావాలని సూచించారు. నియోజకవర్గంలో ప్రతి రైతుకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. చివరి గింజ వరకు కొంటామని, రైతులకు అవసరమైన, బస్తాలు. తాగునీటి సౌకర్యం, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. మన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, మన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవారికీ సన్న బియ్యం ఉచితంగా అందిస్తున్నారు. గత ప్రభుత్వం మాటలకే పరిమితం అయ్యిందని. మన ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను చేసి చూపిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.